




# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

గురువారం 18 జూన్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- ౦2







## సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యర్థాల నిర్వహణ చేపట్టాలి

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

పట్టణాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్)ను మరింత పటిష్టం చేసి, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. పట్టణ పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీల పరిధిలో ఎండ్-టు-ఎండ్ వ్యర్థాల సేకరణ, శానిటేషన్ ప్లాన్ అమలుపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మున్సిపాలిటీ వద్ద శానిటేషన్ ప్లాన్‌కు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, రీసైక్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రస్తుతం చెత్త సేకరణ విధానాన్ని సుప్రీంకోర్టు నిబంధనలకు అనుగుణంగా నాలుగు విభాగాలుగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. గతంలో పొడి, తడి చెత్తను మాత్రమే వేరు చేసేవారని, ప్రస్తుతం కొత్త మార్గదర్శకాల ప్రకారం పొడి చెత్త, తడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, స్పెషల్ కేర్ వ్యర్థాలు వేర్వేరుగా సేకరిస్తున్నట్లు తెలిపారు.చెత్త వర్గీకరణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు వార్డు సభలను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం సూర్యాపేటలో సుమారు 80 శాతం మేర చెత్తను వర్గీకరించి విజయవంతంగా సేకరిస్తున్నట్లు అధికారులు సమావేశంలో వివరించారు.ప్రతి వార్డులో చెత్త సేకరణ వాహనాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. పొడి, తడి చెత్త కలవకుండా వాహనాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పట్టణంలో సేకరించిన వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం రెండు డంపింగ్ యార్డులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలను జమ్మిగడ్డ యార్డుకు తరలించి అక్కడ ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ షెడ్డులో రీసైక్లింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. తడి చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేస్తున్నట్లు తెలిపారు.పొడి వ్యర్థాల్లోని గాజు సీసాలు, ప్లాస్టిక్ వంటి స్క్రాప్ పదార్థాలను వేరు చేసి తరలించే బాధ్యతను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించినట్లు అధికారులు వివరించారు. ఈ విధానంతో సూర్యాపేట మున్సిపాలిటీకి సంవత్సరానికి సుమారు రూ.7 లక్షల మేర అదనపు ఆదాయం సమకూ రుతోందని తెలిపారు. ప్రతి డంప్‌యార్డ్‌కు ప్రత్యేక ఇన్‌ఛార్జ్ అధికారిని నియమించాలని, సేకరించిన ప్రతి వ్యర్థం రీసైక్లింగ్ లేదా శాస్త్రీయ డిస్పోజల్‌కు చేరేలా పూర్తి వ్యవస్థ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త, కూరగాయల వ్యర్థాల శాశ్వత పరిష్కారానికి బయో మిథనేషన్ ప్లాంట్లు అత్యంత ఉపయోగకరమని తెలిపారు. వీటి ద్వారా ఉత్పత్తి అయ్యే గ్యాస్‌ను వంట అవసరాలకు, వైకుంఠ ధామాల్లోని ఇన్సినరేటర్ల నిర్వహణకు వినియోగిం చవచ్చని సూచించారు.అదే విధంగా సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీల్లో మార్కెట్ ప్రాంతాల సమీపంలో బయో మిథనేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశిం చారు. ప్రస్తుతం రోజుకు సుమారు ఒక టన్ను వరకు ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి పూర్తిస్థాయిలో ప్రాసెస్ చేస్తున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగానికి సిమెంట్ ఫ్యాక్టరీలు, పవర్ ప్లాంట్లతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని సూచించారు.ప్లాస్టిక్ వ్యర్థాలను సిమెంట్ భట్టీలలో ప్రత్యామ్నాయ ఇంధనంగా వినియోగించడంతో పాటు తారు రోడ్ల నిర్మాణంలో మిశ్రమంగా ఉపయోగి ంచేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. రవాణా ఖర్చులు తగ్గించే దిశగా సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీలు సంయుక్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రణాళిక రూపొందిం చాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్ మున్సిపల్ కమిషనర్లు సూర్యాపేట కోదాడ తిరుమలగిరి హుజూర్నగర్ నేరేడుచర్ల హనుమంత రెడ్డి రమాదేవి నాగరాజు సతీష్ కుమార్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు









## సమాజంలో అభద్రత భావం కల్పించే వారిపై కఠిన చర్యలు

భానుపురి /సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సూర్యాపేట జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు. సమాజంలో అభద్రతా భావాన్ని సృష్టించే వారిపై, ఇరు వర్గాల దాడులు, మద్యం మత్తులో దాడులకు పాల్పడే యువతపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాం, కఠిన చర్యలు తీసుకుంటాం అని ఆయన స్పష్టం చేశారు, నాన్ బెయిలబుల్ వారెంట్స్ తో జైలుకు పంపడం, రౌడీ షీట్స్ నమోదు చేసి ప్రతి నెలా పోలీస్ స్టేషన్ కు పిచి కౌన్సిలింగ్ చేస్తాం. ప్రజలను ఇబ్బందులకు గురి చేసినా, సమాజంలో అభద్రతా వాతావరణం కల్పించిన అలాంటి వారిని ఉపేక్షించం, చట్టాన్ని ఉల్లంఘిస్తే కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సినదే అన్నారు. సందర్భాన్ని తీవ్రతను బట్టి ఫ్రెండ్లీ పోలీసింగ్ పక్కన బెట్టి చట్టానికి పని చెప్తాం అని హెచ్చరించారు. పాత నేరస్తులు, తీవ్రమైన కేసుల్లో ఉన్న నిందితుల పై నిఘా ఉన్నది ఎక్కడ తిరుగుతున్నారు అనేది పరిశీలించడానికి వ్యక్తిగత వివరాలు, ఫోన్స్ జియో టాగింగ్ చేసి ప్రత్యేక బీట్ బృందాలతో పర్యవేక్షణ చేస్తున్నాం.కాలనీల్లో రోడ్ల వెంట అడ్డాల చేసుకుని ఇబ్బందులు పెడుతున్న ఆకతాయిల సమాచారాన్ని ఫోటోలు, విడియోలు తీసి 8712686026 కు పోలీసు వారికి సమాచారం ఇవ్వండి వివరాలు గోప్యంగా ఉంచుతాం. ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## ఘనంగా సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం





భానుపురి /సూర్యాపేట కల్చరల్

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా బుధవారం మాస కల్యాణం ను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయల స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రక్తంగా మాంగల్య దారణతో కళ్యాణ తంతు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్, భక్తులు ఈగ వెంకటేశ్వర్లు, వీరవెల్లి రామ్మూర్తి కక్కిరేణి విజయ్, షీలా శంకర్, సోమ సుమన్, గోదాదేవి, మౌనిక, ప్రసన్న, రేణుక, హేమలత, గోమతం రాఘవాచార్యులు, తిరుమల ప్రతీక్, స్వాతి, అర్చకులు ధరూరి రాఘవా చార్యులు, మందిర మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.



## యోగ అవగాహన ర్యాలీని విజయవంతం చేద్దాం

భానుపురి /సూర్యాపేట టౌన్



ఈ నెల 21 ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 19 శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగు యోగ అవగాహన ర్యాలీని విజయవంత చేయాలని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం నిర్వాహకులు, యోగ గురూజీ చాడ పాపిరెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 12వ అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు జరుగుచున్నందున మన సూర్యాపేట పట్టణంలో కూడా యోగా ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 19 శుక్రవారం ఉదయం 6 గంటలకు ఎంజీ రోడ్డు లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నుండి ర్యాలీ ప్రారంభిస్తున్నందున పెద్ద ఎత్తున యోగా సాధకులు, అభిమానులు, విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈనెల 21 ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యోగా సాధకులు మల్లారెడ్డి, గోరెంట్ల శ్రీనివాస్, నల్లెడ సుదర్శన్ రెడ్డి,కళ్యాణి, పాల్వాయి పద్మ, శ్రీనాథ్, బాణాల శ్రీనివాస చారి ఎస్ మురళీకృష్ణ, కే సైదులు,వెంకటేశ్వర్లు, శ్రీధర్, మంజుల, సరిత, ధనలక్ష్మి, శ్రీనాథ్, పద్మ, సుజాత, ఉష, ఎస్ నాగరాజు, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

భానుపురి /సూర్యాపేట టౌన్

తాను చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1975.76 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు లక్ష యాభై వేల రూపాయలతో వంటగది నిర్మాణానికి సహకరిం చడంతో పూర్తయి బుధవారం ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనము ఆరుబయట వంటలు చేస్తుండడంతో నూతన గది నిర్మాణానికి పూర్వ విద్యార్థుల సహకరించడం అభినందనీయమన్నారు. తాము చదువుకున్న పాఠశాలకు మౌలిక వసతుల కొరకు, ఇదే పాఠశాలలో చదువుకొని ప్రయోజకులైన పలువురు నాటి విద్యార్థుల సేవలు మరువలేనివి అన్నారు. ప్రతి ఒక్కరు తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సహకారం అందించిన నాటి విద్యార్థుల గురువులు వెంకట్ రెడ్డి, కిషన్ రావు, 1975.76 పూర్వ విద్యార్థులు డా.శరత్, శాస్త్రి, పోతుగంటి వెంకట లక్ష్మీనారాయణ, ఉప్పల రమేష్, రాజా, భాస్కర్, రహీం, వనమా ధనేష్, సురేష్, సాంబయ్య ఉపేందర్ రావ్ ఉప్పల వెంకటరమణ ముత్తయ్య టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## కొండ జానయ్య కు నివాళులర్పించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండ మధు తండ్రి, విశ్రాంత ఆర్.టి.సి.డ్రైవర్ కొండ జానయ్య అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం జిల్లా కేంద్రంలోని చర్చ్ కాంపౌండ్ లోగల వారి నివాసానికి వెళ్లి జానయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శించారు. వీరి వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## వినియోగదారుల మన్ననలను పొందాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



వినియోగదారులకు నాణ్యమైన సేవలందిస్తూ వారి మన్ననలను పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటుచేసిన వైఎల్ఎం లోను కన్సల్టెన్సీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో అనుభవం ఉన్న నిపుణులు ఈ కన్సల్టెన్సీ ద్వారా ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తారని పేర్కొన్నారు.ప్రస్తుతం చాలా మంది రుణాల కోసం బ్యాంకులను సంప్రదించే సమయంలో ఏ బ్యాంకులో ఏ రకమైన రుణాలు లభిస్తాయి, వడ్డీ రేట్లు ఎలా ఉంటాయి, నెలవారీ ఈఎంఐలు ఎంత వరకు ఉంటాయి వంటి అంశాలపై పూర్తి అవగాహన లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిసార్లు సరైన సమాచారం లేకపోవడం వల్ల రుణాల మంజూరులో జాప్యం లేదా తిరస్కరణ వంటి సమస్యలు కూడా తలెత్తుతున్నాయి అన్నారు.ఈ నేపథ్యంలో వినియోగదారులు సరైన బ్యాంకులను ఎంపిక చేసుకోవడం, అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవడం, గృహ, వ్యాపార, వ్యక్తిగత తదితర రుణాలపై పూర్తి సమాచారం పొందడం కోసం వైఎల్ఎం కన్సల్టెన్సీ వారధిగా పనిచేయనుందని తెలిపారు. ఎల్లమ్మ దేవత ఆశీస్సులతో ప్రారంభమైన ఈ కన్సల్టెన్సీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రెబెల్ శీను, యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, ఆలేటి మాణిక్యం, భార్గవ్, సతీష్, ఉప్పలయ్య, నిర్వహకులు కట్ట ప్రవీణ్ రెడ్డి, పోలేపాక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ జాబితా సవరణకు రాజకీయ నాయకులు సహకరించాలి

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్



రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయిలో బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయవంతం అయ్యేలా సహకరించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. జూన్ 18న బూత్ లెవెల్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి సన్నాహక శిక్షణ ఇస్తారని వివరించారు. జూన్ 25 - జూలై 24వరకు బీఎల్ఓలు ప్రతి ఇంటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి వివరాలను సేకరిస్తారని, 2002 ఓటర్ల జాబితా ఆధారంగా కుటుంబ సభ్యుల వివరాలను ఇందులో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. జూలై 24 - 30వరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపడతారన్నారు. ఓటర్ల ముసాయిదా జులై 31న జాబితా ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేస్తారని అన్నారు. ఎవరైనా తప్పు సమాచారం ఇస్తే నేరుగా పేరు తొలగించకుండా, ముసాయిదా జాబితా తర్వాత నోటీసు ఇచ్చి, విచారణ జరిపి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. వలస వెళ్లిన వారు, మరణించిన వారు, మరియు డూప్లికేట్ ఓటర్లను గుర్తించి జాబితా నుండి తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 లోని సెక్షన్ 31 ప్రకారం, ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా తప్పుడు డిక్లరేషన్ ఇస్తే ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉందని తెలిపారు.ప్రస్తుత జాబితాలో పేరు లేని కొత్త ఓటర్లు తప్పనిసరిగా ఫామ్-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ అయిన అక్టోబర్ 1 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వెల్లడించారు. ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారిన వారు ఫామ్-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా రెవిన్యూ అధికారి డి. ప్రేమ్ రాజ్, రాజేశ్వర్ రావు, అంజాద్, ఐ ఎన్ సి, కరుణాకర్ రెడ్డి, సత్యనారాయణ బిఆర్ఎస్, బి జె పి అభిద్, గోపి సి పి ఐ (ఎం) స్టాలిన్ బి ఎస్ పి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట ప్రజలకు అందుబాటులో స్వర్ణ కంచి షోరూం







భానుపురి /సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణ కంచి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి ముఖ్య అతిథిగా హాజరై స్వర్ణ కంచి షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షోరూం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన అతిథులు నిర్వాహకులకు అభినందనలు తెలియ జేశారు. అనంతరం షోరూంలో అందుబాటులో ఉన్న వస్తువులను పరిశీలించి, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ ఆలయ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, కాంగ్రెస్ నాయకులు ఆలేటి మాణిక్యం, బైరు దుర్గయ్య, స్వర్ణ కంచి షాపింగ్ మాల్ డైరెక్టర్ విపుల్ గోయల్, హెడ్ ఆఫీస్ మేనేజర్ వినయ్ అగర్వాల్ , తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని 9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో కంటి సంబంధిత సమస్యలు చిన్నవారి నుంచి పెద్దవారి వరకు ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం ద్వారా తీవ్రమైన ఇబ్బందులను నివారించవచ్చని సూచించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు కూడా చేస్తారని అన్నారు.ప్రజలు ఇటువంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జానయ్య, రాజు, ఎల్లయ్య, వెంకన్న, ఆశ వర్కర్ గంగ, నిర్మల, ఆర్పి రేణుక, విజయరాణి, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సిబ్బంది జనార్ధన చారి, సిహెచ్ శంకర్, నిస్సి తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభం

భానుపురి /సూర్యాపేట టౌన్



స్థానిక వ్యాపార రంగ అభివృద్ధికి ఇటువంటి కొత్త వ్యాపార సంస్థలు దోహదపడతాయని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, 9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గ భవాని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ కొత్త వ్యాపారాలను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఆహార రంగంలో నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బంటు చోక్కయ్య, బిఆర్ఎస్ నాయకులు నాగభూషణం, పరశు రాములు, జానయ్య, మచ్చ రాము, బండారు మధు, చింత లింగయ్య, విజయ్, నిర్వాహకులు బొడ్డు దుర్గయ్య రజిని తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు సూర్యాపేటలో ఘన స్వాగతం





భానుపురి /సూర్యాపేట టౌన్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు సూర్యాపేటలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.మంగళగిరికి వెళ్తున్న సందర్భంగా ఆయన సూర్యాపేట మీదుగా ప్రయాణించగా ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ సతీష్ రెడ్డి, సూర్యాపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఏవి రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్‌కు అభిమానులు, కార్యకర్తలంటే ఎంతో అభిమానం ఉందని తెలిపారు. అభిమానుల్లో ఎవరికైనా ఇబ్బంది కలిగితే వెంటనే స్పందించే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ అభిమానుల కోసం సమయం కేటాయించి వారిని పరామర్శిస్తారని చెప్పారు.ఇటీవల ఢిల్లీలో బిజీ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పటికీ, అభిమానుల కోరిక మేరకు వారిని కలుసుకుని ధైర్యం చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అభిమానుల పట్ల ఆయనకు ఉన్న ఆప్యాయతకు ఇది నిదర్శనమని అన్నారు. తెలంగాణలో కూడా జనసేన పార్టీ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయని, భవిష్యత్తులో ఎన్నికల్లో మరింత బలంగా పోటీ చేస్తామని నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడం ప్రతి రాజకీయ పార్టీ హక్కు అని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యమని, ప్రజల పక్షాన పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం కార్యకర్తలు "జై జనసేన.. జై పవన్ కళ్యాణ్" నినాదాలతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ కార్యక్రమంలో అనన్మియా, వెంకటేష్, అశోక్, రవి, ఓర్సు రవి, లింగరాజు, సైదులు, విక్రమ్, సైదులు నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హెయిర్ కట్ లో యువత అభిరుచి రోజు రోజుకు మారుతుంది





భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రస్తుత సమాజంలో హెయిర్ కటింగ్ అనేది యువత లైఫ్ స్టైల్ గా మారిందనీ వారి అభిరుచికి అనుగుణంగా హైదరాబాద్ రేంజ్ లో సూర్యాపేటలో హెయిర్ హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన హెయిర్ హౌస్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత అభిరుచికి అనుగుణంగా హెయిర్ కట్ లో నిపుణులతో సూర్యా పేటలో హెయిర్ హౌస్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు.ప్రస్తుతం యువత వివిధ రకాల హెయిర్ కట్ లపై ఆసక్తి చూపుతున్నారని వారి అభిరుచికి అనుగుణంగా హెయిర్ కట్ అందిస్తే వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని అప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ రేంజ్ లో ఏర్పాటు చేసిన హెయిర్ హౌస్ యువత, ప్రజల మన్ననలు పొందుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు పాటుపడాలి

భానుపురి /కోదాడ



సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ఇటీవల గెలుపొందిన బెలిదే శ్రీనివాసులు బుదవారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావును కోదాడలోని ఆయన నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య కమిటీ పేద ఆర్యవైశ్యులకు సేవలందించాలని తెలిపారు. త్వరలో నూతన కమిటీని వేసుకోవాలని సూచించారు. వీరి వెంట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు బిక్కుమళ్ల కృష్ణ, ఉప్పల శ్రవణ్ కుమార్, మిట్టపల్లి రమేష్ లు ఉన్నారు.